కర్నూలు | నంద్యాల
వార్త
19 డిసెంబర్, 2023 మంగళవారం పేజీలు 4

# రూ.కోట్ల రోడ్డు పనులకు ఎంఎల్ఏ భూమిపూజ..

**- యుద్ధప్రాతిపదకన పూర్తిచేయాలని ఆదేశం**



**పెద్దకడబూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంనుండి దొడ్డిమేకల, హెచ్.మురవణి మీదుగా ఎమ్మిగనూరు రోడ్డు నాలుగవ మైలు వరకు దాదాపు 8కి.మీ రూ.2 కోట్లతో చేపట్టే రోడ్డు పనులకు మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డితో కలిసి సోమవారం భూమిపూజ చేశారు. స్వయంగా జెసిబితో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. హెచ్.మురవణి గ్రామంలో 70మీ.సిసిరోడ్డు, దొడ్డిమేకల గ్రామంలో 30మీ.మిగిలిన 7 కి.మీ తారురోడ్డు పనులు చేయాలని, వీలైనంత వరకు రోడ్డు పనులను యుద్ధప్రాతిపదకన పూర్తిచేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపిమండల నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి, గజేంద్రరెడ్డి, దేవదానం, చంద్రశేఖర్‌ఆచారి, రామాంజినేయులు, ముక 2రన్న, అర్లప్ప, పరమేష్, ఏఈ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన.. సబ్ కలెక్టర్ అభిషేక్

**మాధవరం(మంత్రాలయం), డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని పొలాలను సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సోమవారం పరిశీలించారుస.నం 224లో ఉన్న భూమిని అగ్రకల్చర్ నుండి నాన్ అగ్రికల్చర్ భూమిగా మార్చాలని సంబంధిత రైతులు ప్రభుత్వానికి విన్నవించారు. ఇందులో భాగంగా ఈ భూములను పరిశీలించినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు. ఎవరైనా భూములను ప్లాట్లకు విక్రయించాలంటే తప్పనిసరిగా నాన్ అగ్రికల్చర్ భూములుగా మారిన తరువాతనే విక్రయించాలని అధికారులను కోరారు. లేనిపక్ష ంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరివెంట తహశిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఆనందు, విలేజ్ సర్వేయర్ తిమ్మేష్, విఆర్ఓ నవ్య తదితరులు ఉన్నారు.



# అంగన్‌వాడీలకు ఆటంకం .. సచివాలయాల సిబ్బందికి సంకటం..!

**- కేంద్రాల నిర్వహణపై అసహనం.. చేతులెత్తేస్తున్న సిబ్బంది..!**

**కోసిగి, డిసెంబరు 18, ప్రభాతవార్త** మొత్తం ప్రక్రియను వీడియో రికార్డు చేసి ఉన్నతాధికారులకు నివేధిక ఇచ్చారు.. కొన్ని కేంద్రాలలో పిల్లలు రాకపోగా, మరికొన్ని కేంద్రాలలో గ్యాస్ సిలిండర్‌లు, స్టవ్‌లు లేకపోవడంతో ఏమి చేయ్యాలో అర్థం కాక సచివాలయాల సిబ్బంది ఇది మాకు సమ్మెట పోటులా ఉందని తమ బాధను బయటకు చెప్పుకోలేక లోలోపల ప్రభుత్వ విధానాలపై మండిపడుతున్నారు..ఇక వైకాపా ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు కల్పించి వారిని క్రమబద్ధీకరణ కూడా చేసామని, తమ ప్రభుత్వం ఏమి చెప్పినా సచివాలయాల ఉద్యోగులు చేస్తారనే ధైర్యంతో ప్రభుత్వం వీరికి అన్ని బాధ్యతలు అప్పచెప్పి కొంత పనిభారం పెంచుతున్నారని మధన పడుతున్నారు..అంగన్‌వాడీల సమ్మెపై ప్రభుత్వం స్పందించక పోగా మరి కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకుంటారని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజనంతో పాటు అంగన్‌వాడీ పిల్లలకు ఆహారం అందించే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు..ఇక అక్కడక్కడ అంగన్‌వాడీల సమ్మెకు పిల్లల తల్లిదండ్రుల మద్దతు కూడా లభిస్తుందని తెలిసి ఆయా గ్రామాల్లోని పార్టీ క్యాడర్ సచివాలయాల కన్వీనర్లు గృహ సారధుల ద్వారా పిల్లలను



కేంద్రాలకు రప్పించి, సచివాలయాల సిబ్బందితో తెరిపించి, పాఠశాలల నుండి పౌష్టికాహారం పిల్లలకు, గర్భిణీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈ మేరకు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఐసిడిఎస్ పర్యవేక్షకులు, మండల స్థాయిలో పర్యవేక్షణ చేసి నూటికి నూరు శాతం కేంద్రాలను తెరవడం జరిగింది.. ఈ విషయంలో ప్రభుత్వం మొండి వైఖరితో ఉన్నట్లుగా ఉంది.. వారికి జీతాలు తామే పెంచామని ఇతర డిమాండ్‌లను పరిష్కారించడానికి సానుకూలంగా ఉన్నామని ప్రభుత్వపరంగా ఉన్నప్పటికీ గతంలో చంద్రబాబు నాయుడు రెండు సార్లు పెంచారని, జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత కేవలం వేయి రూపాయలను మాత్రమే పెంచారని అంగన్‌వాడీలు అంటున్నారు..అయితే పక్క రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన దానికంటే వేయి రూపాయలు అదనంగా ఇస్తానని హామీ ఇచ్చారని, ఇప్పుడు దానిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగానే యాప్‌లు, విధులు నిర్వహిస్తున్నప్పటికీ లక్షలాది రూపాయలు జీతాలు వారికిస్తూ మాకు కనీస వేతనం అమలు చేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయడం, ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనడం సమంజసం కాదని పలువురు తమ ఆవేదన వెలిబుచ్చారు.. ముఖ్యమంత్రి నిర్ణయాలను వ్యతిరేకించలేక, సమ్మెకు మద్దతు తెలపలేక అనేక మంది శాసనసభ్యులు ఈ సమ్మెట పోటు వారికి తగులుతుందని ఏటూ తేల్చుకోలేక డైలామాలో ఉన్నట్లు తెలుస్తోంది.. ఇక అంగన్‌వాడీలు కమ్యూనిస్టు పార్టీల మద్దతుదారులు, వారు ఎటూ తెలుగుదేశం పార్టీకి మద్దతు కదా ఇప్పుడు జీతాలు పెంచినా ఓట్లు వేస్తారా అనే కోణంలో కూడా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తుంది.. ఏది ఏమైనా ప్రభుత్వం, కార్మిక సంఘాల మధ్య చర్చలు సఫలీకృతం అయ్యి సమ్మె విరమించే వరకు సచివాలయాల సిబ్బందికి సమ్మెట పోటు తప్పదు..

**రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెతో సచివాలయాలకు సమ్మెటపోటు తగిలి సంకటంగా మారింది.. తమ డిమాండ్లును ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఒక మెట్టు కూడా దిగకుండా సచివాలయాల సిబ్బందితో అంగన్‌వాడీ కేంద్రాలను తెరవడానికి ప్రయత్నిస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసారు.. దీంతో కలెక్టర్ ఆఘామేఘాల మీద ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడం కోసం వాలంటరీల ద్వారా కేంద్రాలను తెరిపించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. ఈ మేరకు శనివారం నుండి సచివాలయాల పరిధిలో ఒక్కొ కేంద్రానికి ఒక్కొ ఉద్యోగికి బాధ్యతలు అప్పచెప్పి ఆయా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కేంద్రాలను తెరవడానికి ప్రయత్నిస్తూ తాళాలు లేక ఉన్న తాళాలను పగులకొట్టి తమ స్వాధీనం లోకి తీసుకున్నారు.. అయితే అనేక కేంద్రాలలో స్టాక్ రిజిస్టార్ ప్రకారం సరుకులు లేకపోతే తాము బాధ్యులమవుతామో అని సచివాలయ సిబ్బంది భయపడుతూనే కేంద్రాలను తెరిచారు..**

## రోడ్డు ప్రమాదంలో.. వ్యక్తి దుర్మరణం



**తుగ్గలి, డిసెంబరు 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన తుగ్గలి రైల్వేస్టేషన్ క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మామిళ్లకుంట గ్రామానికి చెందిన హరిజన వెంకటేష్ (35)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు ది ్వచక్ర వాహనంపై గుంతకల్‌లోని తమ సమీప బంధువుల గృహ ప్రవేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా తుగ్గలి రైల్వే క్రాస్ రోడ్డు మలుపు వద్ద ఆదోని వైపు వెళుతున్న ఎంహెచ్ 04హెడ్‌డి 8650లారీ ఢీకొనడంతో అక్కడకక్కడే మృతిచెందాడు. మృతుడు వెంకటేష్‌కు భార్య ఈరమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ విషయంపై ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వచ్చామా తెరిచామా లేదా అనే రీతిలో.. అంగన్వాడీ కేంద్రాలు



**నందికొట్కూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** అంగన్వాడీ వర్కర్స్ సమ్మెలో చర్చలు విఫలం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎలాగైన అంగన్వాడీ కేంద్రాలు తెరవాలని సచివాలయ సిబ్బంధి ద్వారా అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టి స్వాధీనం చేసుకున్నారు. ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రానికి సచివాలయ అడ్మిన్, మహిళా పోలీసు, పంచాయితీ కార్యదర్శి, వి.ఆర్.ఓ. టెక్నికల్ అసిస్టెంట్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు కేంద్రాల భాధ్యతను ప్రభుత్వం అప్పగించింధి. సోమవారం పట్టణంలోని 32 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా కేవలం ఎనిమిది కేంద్రాలలో తెరిచామా లేదా అనే రీతోలో చిన్నారులు గాని, తల్లులు గాని లేకుండా తెరుచుకొని 12 గంటలకు మూసివేశారు. పిల్లలను ఇంటింటికి వెళ్ళి పిలిచే వారు లేక పోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపేందుకు ఆసక్తి చూపడం లేదని సిబ్బంది తెలిపారు.

## కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపణి..!

**: జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్**

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 18, ప్రభాతవార్తః** పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తు జిల్లాలో కొత్త ఫీచర్లతో కూడిన నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణికి శ్రీకారం చుట్టామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడాన్ని ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణి చేసే కార్యక్రమాన్ని వర్చువల్ ద్వారా జిల్లా కలెక్టరు, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసారి రామిరెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ రూపేంద్రనాథ్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ జప్రుల్లా, ఆసుపత్రి సూపరింటెండెంట్ వరప్రసాద్ తదితర అధికారులు వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజల



ఆరోగ్యానికి భరోసా కల్పిస్తు డా.వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాన్సర్ వంటి వ్యాధులకు ఎలాంటి పరిమితులు లేకుండా ఎంత ఖర్చు అయినా పూర్తి ఉచితంగా చికిత్స అందిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీలో చికిత్స తీసుకున్న రోగి పూర్తిగా కోలుకునే వరుకు ఆరోగ్యశ్రీ అసరా కింద రూ.5 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వాసుపత్రులలో పోస్టులు ఖాళీగా ఉండకుండా వైద్యసిబ్బందిని నియమించిందన్నారు. వైద్యం ఖర్చు రూ.1000 దాటినా చికిత్సల వైద్యప్రక్రియలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేరుస్తు చికిత్సల సంఖ్య 3,257కు పెంచడం జరిగిందన్నారు. అనంతరం అతిథులు లబ్దిదారులకు కొత్తఫీచర్లతో కూడిన నూతన ఆరోగ్యశ్రీకార్డులను పంపిణి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**క్రిష్ణగిరి, డిసెంబర్18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన క్రిష్ణగిరి గ్రామానికి చెందిన ఈడిగ మదన్‌మెహన్‌గౌడు(23) అనే యువకుడు మోటర్‌బైకుపై వస్తుండగా మరోక బైకు ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటనలో మృతి చెందినాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6వ తారీఖున పెదనాన్న కుమారుడు పెండ్లి పత్రికలు పంచడానికి నరేంద్రగౌడు ఇద్దరు వెల్లారు గ్రామానికి తిరుగు ప్రయాణంలో వెల్దుర్తి నుంచి బయలుదేరుచూ తొగర్చెడు క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే తొగర్చెడు గ్రామానికి చెందిన దస్తగిరి బైకు ఢీకొన్నది దీంతో వీరు ప్రయాణిస్తున్న మోటరుబైకు అదుపు తప్పి రోడ్డు గుంతలో పడిపోయారు. తీవ్రగాయాలు పాలు అయిన వీరికి వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసు పత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక సోమవారం మరణించినాడు. మృతుడి తండ్రి ఈడిగ నరసింహులుగౌడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ సురేశు తెలిపారు.

# ఇది నిజమా..!

**- ఆ వీధుల్లో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం**

**ఇది కలనా.. లేక నిజమా .. ఎందుకంటే ఆ వీధుల్లో నెలకొన్న బురద దుర్గంధం, సమస్యల పరిష్కారం నిన్నటి వరకు ఒక ఎన్నికల ఆయుధం, పార్టీలకు అతీతంగా ఆ వీధుల్లో ఉన్న ఓట్ల కోసం ప్రతి రాజకీయ నాయకుడు మా ప్రభుత్వం రాగానే ఈ వీధుల్లో సీసీ రోడ్డు నిర్మాణం చేపడతాం, అంతకంటే ముఖ్యంగా డ్రైయినేజీ నిర్మాణం చేపడతామని ఇస్తున్న మాట హామీ నెరవేరని మాట గానే నిలిచింది. ఎందుకంటే ఈ వీధుల్లో వరం పడితే నీరు పోయే మార్గం లేక రహదారిఐనే నిల్వ చేరడం ఆ నిల్వ చేరిన నీరు దుర్గంధంగా మారడం, ఇళ్ల మధ్యన పేరుకుపోయిన బురదతో కొట్లాటలు, కేసులు ఇలా సమస్యలు పోలీసు స్టేషన్ వరకు పోయిన సందర్భాలు కోకొల్లలు.**



**మిడుతూరు, డిసెంబర్18, ప్రభాతవార్త;** అయితే వీరి ఘర్షణలు రాజకీయ నాయకుల వద్దకు వెళ్లిన వారు ఎవరు వైపు చెప్పలేని పరిస్థితి. అయితే ఈ సమస్యకు మార్గం ఆ వీధుల్లోసీసీ రోడ్డు నిర్మాణం అంతకంటే ముఖ్యంగా రహదారి ఇరువైపులా డ్రెయినేజీ ఏర్పాటు చేపట్టాల్సి ఉంది. కాగా ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సహాయ సహకారంతో గ్రామ సర్పంచ్ జయలక్ష్మమ్మ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, వైకాపా నాయకులు బన్నూరునాగిరెడ్డిలు ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి నిధుల మంజూరు కోసం ప్రయత్నించి సఫలీకృతమయ్యారు. మిడుతూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, కురువ వీధుల్లో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణం, రహదారికి ఇరువైపులా డ్రెయినేజీ పనులు మొదలయ్యాయి. దీంతో వీధుల్లో నిర్మాణం పనులు మొదలవగానే ఇక్కడ రోడ్డు పనులు మొదలవుతాయని కలలో కూడా ఊహించలేదని జరుగుతున్న రోడ్డు పనులను చూస్తుంటే ఇది నిజమా అని స్థానికులు చర్చించుకోవడం కనబడింది. మరోవైపు ఈ రెండు వీధుల్లో పనులు పూర్తి అయితే ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న సమస్య పరిష్కారం కావడమే గాకుండా తరచుగా జరిగే గొడవలకు ఫులిస్టాప్ పడబోతుంది. కారణాలు ఏవైతేనేమీ మిడుతూరు గ్రామానికి అభివృద్ధి పనుల్లో భాగంగా లక్షలాది రూపాయలు మంజూరైనా ఈ సమస్య పరిష్కారానికై నిధులు కేటాయించకపోవడం గమనార్హం. అయితే ఈ వీధుల్లో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టడం తువ్వా చిన్నమల్లారెడ్డి, బన్నూరు నాగిరెడ్డి, సర్పంచ్ జయలక్ష్మమ్మలు చరిత్ర తిరగరాసినట్లయ్యింది.

# టీడీపీ చెప్పేదొకటి చేసేదొకటి..!

**- చెప్పిందే చేసి చేసిందే చెప్పేది వైఎస్సార్‌సీపీ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**




**బేతంచెర్ల, డిసెంబర్18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ టీడీపీ చెప్పేదొకటి చేసేదొకటైతే ప్రస్తుత వైఎసా ్రర్‌సీపీ పార్టీ చెప్పింది చేసి చేసిందే చెప్పేదే పాలన పారదర్శకతకు నిదర్శమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డిల అధ్యక్షతన జరిగిన సంపూర్ణ భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు నుంచి భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటూ 1954 నుండి డీ పట్టా ద్వారా షరతులతో కూడిన సాగును కొనసాగించడం జరిగిందన్నారు. అయితే



ఇప్పటి వరకు అన్ని ప్రభుత్వాలు భూపంపిణీ అడపాదడపా చేయడం తప్ప రైతులకు వాటి పై ఎలాంటి సంపూర్ణ భూహక్కును కల్పించలేదన్నారు. దీనినిదృష్టిలో పెటు ్టకుని పేద రైతులు తమ అవసరాలకు తగ్గట్లుగా వారి స్వాధీనంలో సాగవుతున్న ప్రభుత్వ భూముల పై సంపూర్ణ హక్కు కల్పించాలనే ఉద్దేశంతో 35/2023 జీవో నంబర్ తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సా ర్‌సీపీకే దక్కింద న్నారు. ఇందులో భాగంగా రంగాపురం గ్రామంలో 180 మంది డీ పట్టా కలిగిన రైతులకు 350 ఎకరాల పై సంపూర్ణ భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే 129 మందికి 200 ఎకరాల ఇనామ్ భూములకు సంపూర్ణ భూహక్కు

## మూడు నాళ్ల ముచ్చటగా సిసి రోడ్డు

**: ముచ్చుకైనా కనిపించని నాణ్యత**

**నంద్యాల, డిశంబరు 18, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల మున్సుపాల్టిలో ఎంతో అబివృద్ధి చేశామని అది కనిపించడము లేదా అంటు ప్రతి సమావేషాల్లో గొప్పలు చెబుతున్న నాయకులు ఒక్క సారి ఈ సిసి రోడ్డు తీరు చూడాలని ప్రజలు కోరుతున్నారు. రహదారులు నాగరికతకు చిహ్నాలు అంటారు. కాని అలాంటి చిహ్నాలను ముచ్చటగా మూడు నెలల క్రితము వేసిన సిసి



రోడ్డు కంకర తేలి దర్శనము ఇస్తుంది. నాణ్యతకు తిలోదకాలు ఇవ్వడంతో కంకర తేలిన రోడ్డు దర్శనము ఇస్తుంది., అదికారుల పర్యవేక్షణ లోపం ఇక్కడ కొట్టువచ్చినట్లు స్పష ్టముగా కనిపిస్తుంది, క్వాలిటీ కంట్రోల్ అదికారులు నాణ్యతను పరిశీలిస్తే అసలు విషయం బయట పడుతుందని ప్రజలు అంటున్నారు. పద్మావతి నగరులో చినుకు పడితే చాలు సముద్రమును తలపించేది. ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ముందు వైపు నుండి ఒక కాంట్రాక్టరు కు దాదాపు 80లక్షలతో సిసిరోడ్డు పనులు దక్కించుకున్నారు. పనులు వేగవంతముగా కూడా చేశారు. ప్రభుత్వనిబందనలు తుంగలో తొక్కి సిసి రోడ్డు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మమా అనిపించారని ప్రజలు అంటున్నారు. మున్సుపాల్టి కార్యాలయం ఎదుటనే పనులు జరుగుతున్నా అదికారులు కాసేపు పర్యవేక్షించి వెళ్లిపోవడముతో సదరు కాంట్రాక్టరు నిబందనలు తు ంగలో తొక్కి రోడ్డు నిర్మించినట్లు అరోపనలు ఉన్నాయి. సిసి రోడ్డు నిర్మాణము పూర్తియి మూడు నెలలు కాకముందే కంకర తేలడముతో నాణ్యాతా ప్రమానాలు ఎంత చక్కగా పాటించారో ఇట్లే అర్థము అవుతుంది. అదికారులు నేతలు ఇలాంటి నాసిరకముపనులపై దృష్టి పెట్టాలని అంటున్నారు. క్వాలిటీ కంట్రోల్ అదికారులు ఈ రోడ్డును కాస్త చూడాలిని ప్రజలు కోరుతున్నారు.

## నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**- ఐదవ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి**

**బనగానపల్లె, డిసెంబర్18, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో గల రాంభూపాల్‌నగర్ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ కాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన ్న ప్రభుత్వం అందిస్తున ్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాలనీలో గల సమస్యలను ప్రజలతో మాట్లాడి స్వయంగా తెలుసుకుంటూ కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర వ్యవస్థను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుండడంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సీసీ రోడ్లు, జలజీవన్ కింద ఇంటింటికి తాగునీరు, జగనన్న కాలనీలు, సచివాలయ భవనాలు, ఆసుపత్రుల అభివృద్ధి, రైతు భరోసా



కేంద్రాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు వచ్చిందని ప్రజలంతా సంతోషంగా ఉంటున్నరన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజల పై ఉందని ఆయన అన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ, బూత్‌కమిటీ కన్వీనర్, 16వ వార్డు మెంబర్ జీటీ వెంకటరామిరెడ్డి, భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపిటిసి పోలూరు వెంకటసుబ్బయ్య, బూత్ కమిటీ కన్వీనర్లు అలి అబ్బాస్, శ్రీరాములు, కిషోర్, సునాల్ ఇక్బాల్, పక్కీర్‌పేట మాబాష, ఎస్సీ కాలనీ నరేంద్ర, గౌండా కంబగిరి, హైదర్, కూరగాయల మాబాష, రామదాను, ఈసారి ఎల్లయ్య, రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, మహిదది, వెల్డింగ్ షాప్ హాజీ, సాబ్జాన్, ముర్తుజా, ముచ్చలపురి అబ్బాస్, ఎరుకలి శ్రీరాములు, బుడగజంగాల బాలు, చిన్నస్వామి, బనగానపల్లె గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఖలీల్, విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసులు, పంచాయతీరాజ్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, గ్రామీణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సాయికృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

## నేడు ఆదోనిలో డిపోలో లీజు విషయంపై సమావేశం

**ఆదోనిలీగల్, డిసెంబర్18, ప్రభాతవార్త;** ఆదోని బస్‌స్టేషన్ పరిధిలో ఖాళీగా ఉన్న ఆదోని బస్‌స్టేషన్ ప్రాంగణంలోని 1.30 ఎకరాల విస్తీర్ణం గల ఖాళీ స్థలంలో 15 సంవత్సరాల కాల వ్యవధితో అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వడానికి టెండర్లు పిలిచామని ఆదోని డిపో మేనేజర్ మహ్మద్‌రఫిక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు డీపీటీఓ ఆదేశాల మేరకు ఈ టెండర్ ప్రక్రియపై చర్చించేందుకు ఔత్సాహిక వ్యాపారవేత్తలు సలహాలు, సూచనలతో మంగళవారం ఉదయం 11 గంటలకు ఆదోని డిపోలు నిర్వహించనున్న అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఈ సదస్సును డీపీటీఓ కర్నూలు వారి అధ్యక్షతన నిర్వహిస్తామని డిపో మేనేజర్ తెలిపారు.

## 19న ఆగమన కాల సువార్త ప్రార్థన కూడిక

**- హాజరుకానున్న ఏలూరు మేత్రాసన గురువులు రాయప్ప**



**ఆదోనిలీగల్, డిసెంబర్18, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని మండిగిరి బాలయేసు కతోలిక చర్చిలో క్రిస్మస్ సందర్భంగా ఈనెల 19న (నేడు సాయంత్రం) ఆగమనకాల సువార్త ప్రార్థన కూడిక ఏర్పాటు చేసినట్లు విచారణ గురువు డీన్ రెవరెండ్ ఫాదర్ కోల విజయరాజు తెలిపారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. క్రీస్తు జయంతిని పురస్కరించుకొని ఒక్క రోజు దైవవాక్కు కూడిక ఉటుందని, సాయంత్రం 5 గంటల నుంచి 9 గంటల వరకు ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు కతోలిక మేత్రాసనం గురువులు రెవరెండ్ ఫాదర్ కొలుకులూరి రాయప్ప, ఉప్పలపాడు విచారణ గురువులు హాజరై ప్రసంగిస్తారన్నారు. దేవుని వాక్కును విని, పశ్చాత్తాప పడి మన హృదయాల్లోకి దేవుడిని స్వీకరించాలని కోరారు. దేవుడిని రక్షకుడిగా స్వీకరించి మన హృదయాల్లోకి ఆహ్వానిస్తే మనలను విజయవతంగా అభివృద్ధివైపు నడుస్తామన్నారు. క్రీస్తు జననం కోసం మనం సిద్ధపాటుగా ఉండాలన్నారు. సువార్త కూడికకు హాజరైన వారికి భోజనవసతి కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## ఏడవ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



**చాగలమర్రి, డిసెంబర్18, ప్రభాతవార్త:** స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటీయుసీ, సీఐటీయుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు చేపడుతున్న నిరసన దీక్షలు సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం నాడు సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి స్వాధీనపరుచుకోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఎస్ఐ రమణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులుమ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన దీక్షలు చేపడుతుంటే సచివాలయ సిబ్బంది తాళాలు పగలగొట్టి కేంద్రాలను స్వాధీనం చేసుకోవడం హేయమైన చర్య అన్నారు. సెంటర్‌లో జరిగే నష్టాలకు సచివాలయ సిబ్బంది బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ దీక్షలకు టీడీపీ, వివిధ ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపారు. ఈ దీక్షల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ

**వెల్దుర్తి, నవంబర్18, ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక పాలనను అందిస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 7,8,9వార్డులలో పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అధ్యక్షతన సోమవారం బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. వారు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ తెదేపా ప్రకటించిన మెనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న పథకాలను ఇటీవల నిబంధనల పేరిట ఆపేశారని గుర్తుచేశారు. జనరంజకపాలన అందించటంలో వైకాపా ప్రభుత్వం విఫలమ య్యిందన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రుడు, రామచంద్రనా యుడు, చిన్నగోపాల్‌గౌడ్, ఎం.బజారు, మెకానిక్ నారాయణగౌడ్, రాజరమేష్, హోటల్ శ్రీను, బషీర్, మోష, జనసేన నాయకులు బాబ్జి, సూరి, ప్రసాద్, ప్రసాద్, మహేష్, చందు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ చెప్పేదొకటి చేసేదొకటి..!

(మొదటి పేజీ తరువాయి ) :

అందజేస్తున్నమన్నారు. ఈ భూముల విలువ దాదాపు ఎకరాకు రూ.15లక్షలు ఉంటుందని ఆ ప్రకారం ప్రతి రైతుకు రూ.30లక్షల ఆస్థి దక్కేలా ఈ భూపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో గతంలో ఎప్పుడులేని విధంగా భూపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలో గత ప్రభుత్వ హయాంలో స్థానికేతరులకు పంపిణీ చేసిన ప్రభుత్వ భూములను తిరిగి మండలవాసులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 1183 మంది రైతులకు 1650 ఎకరాలు భూమిని గతంలో వేరు వేరు ప్రాంతాలకు చెందిన వారికి టీడీపీ ప్రభుత్వం దొంగ డీ పట్టాల ద్వారా పంచిపెట్టడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని స్వాధీనం చేసుకుని రహిమాన్‌పురం, ఉసేనాపురం, రంగాపురం, తవిసికొండ, నాగమల్లకుంట తదితర గ్రామాల అర్హులైన రైతులకు ఈ ప్రభుత్వంలో భూపంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రతిపక్ష నాయకులు ఇంటింటికి వెళ్లి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్ని ప్రాంతాల్లో నిత్యవసర ధరలు పెరిగితే కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే పెరిగినట్లు చెప్పడం వారి అజ్ఞానానికి నిదర్శనమని ఆయన అన్నారు. కోవిడ్ ప్రభావంతో ఉత్పత్తి తగ్గి ధరలు పెరిగినా ప్రతిపక్షాలు ఆ విషయాన్ని అధికార పార్టీ అంటగట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. 2014లో టీడీపీ పార్టీ ఒక్కొక్క కుటుంబానికి రూ.100లు సబ్సిడీతో సంవత్సరానికి 12 సిలిండర్లు ఆధార్‌తో సంబంధంలేకుండా ఇస్తామని ఏ ఒక్కరికి ఇచ్చిన దాఖలాలులేవన్నారు. అదే విధంగా సంపూర్ణ రైతుభరోసా ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆయన అఅన్నారు. పొదుపు రుణాల పై వడ్డీ మాఫీ హామీ కూడా మాటలకే పరిమితమైందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిఒక్క ఆడబిడ్డ పేరుతో రూ.30వేలు ఇస్తామని చెప్పి అమలు చేయలేదన్నారు. మూడు సెంట్ల స్థలంతోపాటు ఎకన్నర భూమిని ప్రకటించి మాట తప్పరన్నారు. ఇలా చెప్పడం తప్ప చేసిన దాఖలాలు ఎక్కడ లేవని ఆయన అన్నారు. కేవలం తమ నాయకుడు మాటలు మాత్రమే చెబుతారని మీ నాయకుడు జగన్ మాదిరి చెప్పిన మాట పై నిలబడే వ్యక్తికాదని టీడీపీ ఎమ్మెల్యేలే చెబుతున్నారని మంత్రి అన్నారు. అబద్ధపు హామీలతో ఓట్లు కొల్లగొట్టే ప్రతిపక్షాల కుట్రను ప్రజలే తిప్పికొట్టాలని ఆయన కోరారు. ముందుగానే ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని ఆర్థిక మ ంత్రి సందర్శించడం జరిగింది. చైర్మన్ బి.సీతారామచంద్రుడు, ఈవో పాండురంగారెడ్డిల ఆధ్వర్యంలో వేదపండితులు, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రితో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితులు జ్వాల చక్రవర్తి, కల్యాణ చ క్రవర్తి మంత్రోచ్చారణలతో స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం రూ.6కోట్లతో ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న టూరిజం హోటల్ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అలాగే ఆలయ నిర్మాణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై స్తపతికి, ఇంజనీర్లకు ఆర్థిక మంత్రి పలు సూచనలు చేశారు. స్వామివారి ఆలయం చుట్టు ఉన్నా రాతివనానికి విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడంతోపాటు వాటర్‌ఫాల్స్ ఏర్పాటు చేయడంతో ఆలయం ప్రత్యేక ఆధ్యాత్మిక చింతనకు చిహ్నంగా మారుతుందన్నారు. అలాగే స్వామివారి వద్దకు చేరుకునే దారి వెంట భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లను చేయడంతోపాటు అన్ని రకాలుగా ఆధ్యాత్మికంగా, ఆహ్లాదకరంగా ఉండేలా క్షేత్రాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఆర్ఎస్ రంగాపురం దగ్గర రూ.22లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఆర్థిక మంత్రి ప్రారంభించారు. అలాగే సాయంకాలం బేతంచెర్ల పట్టణంలోని గౌరిపేట, బయటిపేట కాలనీల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ముఖ్య నాయకులు, కార్యకర్తల ఇంటికి వెళ్లి పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి, ఆర్ఎస్ రంగాపురం ఉపసర్పంచ్ సత్యంరెడ్డి, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, చింతనాగిరెడ్డి, మిదుతూరు రామకృష్ణారెడ్డి, మధుమోహన్‌రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పతకాలు అమలు చంద్రబాబుకే సాధ్యం



**నందికొట్కూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ సంక్షేమ పతకాలు అమలు చేయడం టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కే సాధ్యమవుతుందని పపట్టణ టిడిపి నాయకులు ఎస్.ఎం.డి.జమీల్, మైనార్టీ నాయకులు సొది చాంద్‌బాష తెలిపారు. సోమవారం పార్టీ ఆదేశాల మేరకు భవిషత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని 75వ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పతకాలలో బాగంగా ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500లు, విద్యార్థులకు ఏడాదికి రూ.15వేలు, ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి, ఇంటింటికి కొళాయి కనెక్షన్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు సిలెండర్లు ఉచితం, బీసిలకు రక్షణ కల్పించే చట్టం బాబు తీసుకొని వస్తాడని వారు తెలిపారు. రాష్ట్రం అన్ని విధాల బాగుపడాలంటే అందరు చంద్రబాబును ఆశీర్వదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో వాల్మీకులకు ఎమ్మెల్యే,ఎంపి టికెట్లను కేటాయించాలి



**ఆలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త :** అన్ని రాజకీయ పార్టీల నుండి రానున్న ఎన్నికల్లో ఎక్కువ శాతం ఎమ్మెల్యే, ఎంపి టిక్కెట్లను వాల్మీకులకు కేటాయించాలని రాష్ట్ర వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతినాయుడు, విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు మొలగవల్లి రామాంజనేయులు, తెదేపా మీడియా అధికార ప్రతినిధి సురేంద్ర, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరులో స్థానిక గెస్ట్‌హౌస్‌లో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు మన వాల్మీకి బోయలకు అధిక సీట్లను ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో మనదే జెండా, మనవే ఓట్లు, మనదే రాజ్యాధికారం అనే నినాదంతో మనమే 100శాతం మన వాల్మీకి సోదరులను పోటీ చేయడానికి అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని అన్ని రాజకీయ పార్టీలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సీనియర్ నాయకులు, యువకులు కురువళ్లి శివన్న, ఆలూరు వరుణ్, జనసేన, చత్రపతి, పెద్దహోతూరు ఎంపిటిసి, వాల్మీకి రమేష్, అరికెర అంజినయ్య, అంజి, బోయపాటి సురేంద్ర, తదితర వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 440 హైవేకు ఎంక్వైరీ

**చాగలమర్రి, డిసెంబర్18, ప్రభాతవార్త:** కడప జిల్లా వేంపల్లె నుండి చాగలమర్రి మీదుగా వెలుతున్న నేషనల్ హైవే 440 రోడ్డుకు సంబంధించి భూసేకరణ నంద్యాల రెవెన్యూ అధికారులచే జరపబడుతుందని తహసీల్దార్ సుభద్రమ్మ తెలిపారు. సోమవారం ఆమె స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నేషనల్ హైవే 440కు భూసేకరణ జరుగుతున్నందువల్ల మండల పరిధిలో భూములు కోల్పోయిన రైతులు చాగలమర్రి తహసీల్దార్ కార్యాలయంలో భూమికి సంబంధించి రిజిస్ట్రర్ దస్తావేజు పత్రాలు, కంప్యూటర్ అండగల్, 1బి, ఈసీ, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పాన్‌కార్డు, రెండు ఫోటోలతో తహసీల్దార్ కార్యాలయంలో ఎంక్వైరీకి హాజరుకావాల్సిందిగా ఆమె కోరారు. ఈ ఎంక్వైరీ 19/12/2023 తేదిన జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు తప్పకుండా హాజరుకావాలని ఆమె కోరారు.

## కర్నూలు జిల్లా వైకాపా యువజన విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీగా అశోక్‌కుమార్‌రెడ్డి

**--పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉందంటున్న అశోక్‌కుమార్‌రెడ్డి..**
**--సిఎం జగనన్నకు, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు..**



**వెల్దుర్తి, డిసెంబర్18, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా వైకాపా యువజన విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీగా వెల్దుర్తి మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామ వైకాపా నాయకులు, సచివాలయం కన్వీనర్ నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సోమవారం అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నన్ను జిల్లా వైకాపా యువజన విభాగం కమిటీలో ఎన్నుకున్నందుకు సిఎం జగనన్నకు, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ పదవి తనలో బాధ్యతను మరింత పెంచిందన్నారు. పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే శ్రీదేవి గెలుపుకు శాయశక్తులా శ్రమిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నర్సింగ్ శివజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**ఆలూరు, డిసెంబరు 18, ప్ర భాతవార్త :** ఎన్నికల హామీ ల్లో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి అన్నారు. సోమవా రం పట్టణంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూని యన్ తాలుక కార్యదర్శి జయశ్రీ ఆధ్వర్యంలో 6వ రోజు తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు చెవిలో పూలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీలు ఇచ్చారని సిఎం అయ్యాక ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ కల్పిస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చారని మండిపడ్డారు. సుప్రీం కోర్టు తీర్పుప్రకాష్ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీలో చేర్చాలని, వర్కర్లు, హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతినాయుడు, జిల్లా అధ్యక్షులు అర్జున్, విఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనే యులు, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బంటనహాల్ నాగరాజు, మండల అధ్యక్షుడు అశ్విన్‌కు మార్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, మండల ఆర్థిక కార్యదర్శి సూర్యనారాయణలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల ర్స్ యూనియన్ నాయకురాళ్లు భారతి, లక్ష్మీ, సరస్వతి, సుజాత, ప్రభావతి, బాలరంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిలపై ప్రభుత్వం చిన్నచూపు తగదు

**:-సమ్మెకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులు**



**పెద్దకడబూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** వారం రోజులుగా అంగన్‌వాడిలు సమ్మెచేస్తున్నా వారి సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని అంగన్‌వాడిల సమ్మెకు టిడిపి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు టిడిపినేత రమాకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రమైన పెద్దకడబూరులో తహశిల్దార్ కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడిలకు టిడిపి నేతలు మద్దతు తెలిపి సమ్మెలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు నాయకులతో కలిసి తాముకూడా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దశరథరాముడు, అంజి, మీసేవ ఆంజనేయులు, నరసన్న సిఐటియు నాయకులు తిక్కన్న, పరమేష్ వివిధ గ్రామాల అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## పగిలిన తాళాలు.. తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రాలు

**కొలిమిగుండ్ల, డిసెంబర్18, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో గత ఏడు రోజులుగా మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలు ఎట్టకేలకు తెరుచుకున్నాయి. సోమవారం తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్, ఎంపిడివో సాయికృష్ణ, ఎస్ఐ రమేష్‌రెడ్డి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి వీఆర్వోలు, ఇతర సిబ్బంది సహకారంతో అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టారు. ఇన్‌చార్జ్‌లుగా నియమించిన సచివాలయ సిబ్బందికి నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ అప్పగించారు. కాగా గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీ కేంద్రాలను తెరవాలన్న అధికారులను అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ తీవ్రంగా అడ్డుకోవడంతో ప్రక్రియ నిలిచిపోయింది. సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు జిల్లా కేంద్రానికి ధర్నాకు తరలివెళ్లడంతో అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని తెరిచి సచివాలయ సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే విద్యార్థులు, బాలింతలు, గర్భవతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతోనే అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచినట్లు తెలిపారు. యథావిధిగా ప్రభుత్వం అందించే పౌష్ఠికాహారాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాలయంలో కొనసాగుతున్న అంగన్‌వాడిల సమ్మె



**మంత్రాలయం, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో అంగన్‌వాడిల సమ్మె ఏడవరోజు కొనసాగింది. ఇందులో భాగంగా అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారీర్యాలీ నిర్వహించారు. పాత ఊరిలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకుఎక్కి అంగన్‌వాడిలు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కనీస వేతనం రూ.26,000 పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. సమస్యలు పరిష్కరించే వరకు ఈ ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జయరాజు, ఆంధ్రయ అంగన్‌వాడి ప్రాజెక్ట్ అధ్యక్షులు విశాలాక్షి, ఉమామహేశ్వరి, భీమేశ్వరి, లావణ్య, ఫాతిమా, ద్రాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్ళు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై కమీషనర్ చర్యలు తీసుకోవాలి



**నందికొట్కూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలో హోటళ్ళలో, చికెన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అపరిశుభ్రతలోపంపై ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు పట్టించుకోవడం లేదని దీంతో నాణ్యత లేని పధార్థాలు అమ్మకాలు సాగుతున్నాయని కావున వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం.ఎల్)న్యూడెమోక్రసీ పార్ట నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి కమీషనర్ పి.కిషోర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతు హోటళ్ళు, చికెన్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఆహార భద్రత లోపం వలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుతు ఇబ్బందులు పడుతున్నారని కావున ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట డివిజన్ కార్యదర్శి పి.మజీద్, డివిజన్ నాయకులు పి.వెంకటేశ్వర్లు, యువజన సంఘం నాయకులు నాగార్జున, రామకృష్ణ, ఉపేంద్ర, రాజు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి రక్త పరీక్షలు నిర్వహించాలి



**గోనెగండ్ల డిశంబరు 18 ప్రభాతవార్త :** చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి రక్త పరీక్షలు నిర్వహించాలని సబ్ యూనిట్ మలేరియా అధికారి సాయిబాబా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌ను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ల్యాబ్ రిపోర్టులను, రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోగికి రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసి వైద్యులచే చికిత్స చేయించాలన్నారు. అదే విధంగా డెంగ్యూ లక్షణాలు ఉన్న వారికి ఎన్ఎస్ఐ డె ంగ్యూ కిట్‌ల ద్వార పరీక్షలు నిర్వహించి వైద్యులు చికిత్స చేసేవిధంగా చూడాలని ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ సుధాకర్, ఎంపీహెచ్ఈవో హనుమంతు, పరమేష్ పాల్గొన్నారు.

## సెమి క్రిస్మస్ ఆరాధనకు అందరు ఆహ్వానితులే

**పత్తికొండ, డిసెంబర్18, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో సెమిక్రిస్మస్ ఆరాధనకు అందరు ఆహ్వానితులేనని ఫాస్టర్ బి.రాజు తెలిపారు. ఈనెల 20వ తేది కృపప్రార్థన మందిరంలో లక్ష్మినగర్ బస్టాండ్ వెనుక ఈ మందిరంలో సెమిక్రిస్మస్ ఆరాధనకు కృపసన్నిధి వారు ఏసు దినాలు పొందడానికి ప్రభువైన దేవుడు పుట్టిన రోజుకు రాండి వినండి పట్టణ ప్రజలందరూ సెమి క్రిస్మస్ ఆరాధనలో పెద్ద సంఖ్యలో పాల్గొని సెమిక్రిస్మస్ ఆరాధనకు ముఖ్య అతిథులుగా ఆనందం సుధాకర్‌రావు హాజరవుతున్నారని నంద్యాల జిల్లా నుండి సుధాకర్ వస్తున్నారని తెలిపారు. ఏసుక్రీస్తు చరిత్ర పుట్టిన రోజు సందర్భంగా ప్రార్థన మందిరంలో దేవుని వాఖ్యలు విని పించడానికి వస్తున్నరన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు ఫాస్టర్ల గౌరవాధ్యక్షులు జొన్నగిరి రాజన్న, అధ్యక్షులు పెద్దరంగడు, ఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు కోటమల్లి ఆనంద్, కె.ఆర్.జాను, మస్తానయ్య, సంఘం పెద్దలుచంద్రయ్య, రాముడు, ఐజాక్, డాక్టర్అబ్రహం, ప్రసన్న, సెమిక్రిస్మస్‌ఆరాధనకువస్తున్నారని తెలియజేశారు.

# విద్యార్థులకు చదువు - ఆటలు సమభాగాలు

## - మండల విద్యాశాఖాధికారి సుభాన్



**పగిడ్యాల, డిశంబరు 18, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువు - ఆటలు సమభాగాలనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో సోమవారం 10వ తరగతి చదువున్నవిద్యార్థి పి.చిన్న అండర్ -17విభాగంలో కబడీ పోటీలలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమనీ ఆటలు చదువులో భాగమనా న్నరు. శ్రమలేకపోతే సంపూర్ణవ్యక్తిత్వ వికాసంలేదనీ ఏపనిచేసినాపట్టుదలతోచేయాలనీ సాధించలేనిది ఏమిలేదన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పి.చిన్న జాతీయ స్థాయి కబడీ పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకుగర్వకారణమనీ చిన్నను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ అభినందించారు. హెచ్ఎం మధుసూధనరావు మాట్లాడుతూ ఆటలు మానసిక వికాసంపెంపొం దడమేకాకుండా శారీరక దారుడ్యానికి తోడ్పడుతాయన్నారు. చిన్న జాతీయ స్థాయి కబడీపోటీలకు ఎంపి కకావడం చాలాసంతోషమనీ అంతర్జాతీయ స్థాయి కబడీ క్రీడాకరుడిగా చిన్న రాణించాలనీ హెచ్ఎం అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గపరిధిలోని చౌడేపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి కబడీ పోటీలలో పాల్గొన్న పి.చిన్న ప్రతిభకనబం చడంతో జాతీయస్థాయి కబడీ పోటీలకు కర్నూలు జిల్లా నుండి చిన్న ఒక్కడు మాత్రమే ఎంపికకావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని రంగారెడ్డి జిల్లాలో 2024 జనవరి 7వతేదీ నుండి 11వతేదీ వరకు జరిగే జాతీయస్థాయి కబడీ పోటీలలో పి.చిన్న పాల్గొంటారనీ పిడి .కృష్ణ తెలిపారు. శ్రీశైలంనీటిముంపు గ్రామైన దేవమడలో ప్రాథమిక విద్యను పూర్తిచేసి పగిడ్యాల జెడ్పీపాఠశాలలో 6వతరగతి నుంచి 10వతరగతివరకు స్థానిక సాంఘీకసంక్షేమ ఎస్సీ బాలుర వసతిగృహంలో చదువుతున్న పి.చిన్న జాతీయ స్థాయి కబడీపోటీలకు ఎంపికకావడం అభినందనీయమనీ శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు అన్నారు. క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి మాట్లాడుతూ పుష్కరం అనంతరం జెడ్పీపాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి కబడీ పోటీలకు ఎంపికకా వడం హర్షనీయమన్నారు. జాతీయ స్థాయి కబడీపోటీలకు ఎంపికైన పి.చిన్నకు క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి క్రీడాదుస్తులు అందజేసి క్రీడాభి మానాన్ని చాటుకున్నారు. పి.చిన్నకు హెచ్ఎం మధుసూధనరావు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ చేత మెడల్తోపాటు మెమెం టోను అందజేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయు డు రషీద్మియ్యా, రమణారావు,పిడి. కృష్ణ, సుదర్శనరెడ్డి, శైలా కుమారి,కమలకుమారి, ఉల్ఫత్తున్నీషా, మోదినాయక్ ,పెరుమాల దాసు, జాంగీర్,ముధునాయుడు, శివ,విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తిచేయండి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 18, ప్ర భాతవార్త:** అర్ధాంతరంగా నిలిచిపోయిన ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనార్టీ బాలికల) భవనాన్ని త్వరగా పూర్తిచే యాలని, పాఠశాలలో శాశ్వత నియమా కాలు చేపట్టాలని ఎస్డిపిఐ పార్టీ నాయ కులు కలెక్టరుకు మెమోరాండం ఇచ్చా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు అద్దెభవనంలో నిర్వహిస్తున్న ఏపీ గురుకుల పాఠశాల (మైనార్టీ బాలికల) ఇంగ్లీషు మీడియం స్కూల్కు ఏడాది క్రితం నగరానికి మరింత దూరంగా పంచలింగాల గ్రామ శివారులో లక్షలు అద్దెలు చెల్లించి వసతులు లేక రవాణా సౌకర్యం లేకుండా నిర్వహిస్తున్న కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒక్క ప్రిన్సిపాల్ తప్పా ఉపాధ్యాయులు గానీ, సిబ్బందిగానీ శాశ్వత ప్రాతిపదికన లేరు ఇది కూడ నాణ్యమైన విద్యను అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని పేర్కొన్నారు. కావున దయవుంచి విద్యార్థులు ఉజ్వలభవిష్యత్తు కొరకు అన్ని మెరుగైన సౌకర్యాలతో అర్ధాంతరంగా తాడ్రపాడు వద్ద నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తిచేసి పాఠశాలకు శాశ్వత భవనంలోకి మార్చి శాశ్వత నియామకాలు చేపట్టాలని వారు కోరారు.

# స్కేటింగ్ క్రీడాకారులుగా రాణించాలి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 18, ప్రభాతవార్త:** చదువుతో పాటు క్రీడలు అవసరం స్కేటింగ్ను ఎంచుకున్న క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయిలో ఎదగాలని జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు కె ఇ జగదీష్కుమార్, శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు స్థానిక స్పోర్ట్ అథారిటి స్టేడియంలో సర్టిఫికెట్, మెడల్స్ను అందించి సత్కరించారు. ఈసందర ్బంగా ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వస్కేటింగ్ క్రీడాకారులైన సాయిచరిత, మునీష్కుమార్, రితిక, రిశిక, అబుబకార్లను అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ కుమార్,స్కేటింగ్ జిల్లా సంయుక్త కార్యదర్శి అన్నం పునీతా, ఇర్ఫాన్ పలువురు క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం స్పందనకు విశేష స్పందన



**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:** జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు వచ్చినట్లు కర్నూలు నగర పాలక అదనపు కమిషనరు పివి రామలింగేశ్వర్ పేర్కొన్నా రు. సోమవారం మున్సిపల్ హాల్ నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను సీ ్వకరించారు. ఈసదర ్బంగా ఆయన మాట్లాడుతూ స్పందన వచ్చిన ధరఖాస్తులన్నింటిని పరిశీలించి తక్షణమే పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. నగర వాస్తవ్యులైనటువంటి మునీర్ గతంలో ప్రభుత్వ నిర్ణిత రుసుంగా లక్షరూపాయలు కట్టియున్నామని కానీ ఇంతవరకు తమకు గృహాన్ని కేటాయించలేదని తమకు టిడ్కో గృహాల యందు ఒక గృహాన్ని కేటాయించాల్సిందిగా అదనపు కమిషనరును కోరారు. ఇందిరాగాంధీ నగర్ వాస్తవ్యులు అబ్దుల్ లతీఫ్ తమకు గతంలో టిడ్కో గృహం కేటాయించారని కానీ ఇంతవరకు ఆది హ్యాండ్ఓవర్ చేయలేదని కావునా వీలైనంత త్వరగా తమకు అలాట్మెంట్ చేయబడిన గృహం తమకు ఇప్పించాలని కోరారు. ఎల్బిజి నగర్కు చెందిన పుష్పావతి ఇతరులు తమ వీధి యందు గతంలో కాల్వ నిర్మాణంకై గుంతలు తీశారని ఇంకాను కాల్వ నిర్మాణం జరగలేదని వీలైనంత త్వరగా కాల్వ నిర్మాణం చేపట్టి పూర్తిచేయాల్సిందిగా అదనపు కమిషనరును కోరారు. రామదాస్ నగర్కు చెందిన ఎస్ఎస్రెడ్డి ఇతరులు తమ వీధికి 200 మీ. సిసి రోడ్డు ఏర్పాటు చేయాల్సిందిగా అదనపు కమిషనరును కోరారు. పెద్దపాడుకు చెం దిన విష్ణు తమ వీధి యందు కుక్కల బెడద చాల తీవ్రంగా ఉందని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అదనపు కమిషనరును కోరారు. ఈస్పందన కార్యక్రమంలో అసిస్టెంటు సిటి ప్లానర్ రంగస్వామి, ఆర్ఐ సుహైల్, మేనేజరు చిన్నరాముడు, ఇతర సిబ ్బంది పాల్గొన్నారు.

# దేవరగట్టు సన్నిధిలో ప్రత్యేక పూజలు



**హొళగుంద,డిసెంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎంతో ప్రసిదిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మార్గశిర శుద్ద సష్టి శ్రావణ నక్షత్రంలో స్వామి వారు ఉద్భవించిన రోజు( జన్మదినం) కావడంతో స్వామి వారికి విశేషమైన అభిషేకం,అర్చన,పుష్పాలంకరణ,అమ్మవారికి కుంకుమార్చన బండారు అర్చన తదితర పూజలు పురోహితుడు జోస్సులు సుధాకర్ శాస్త్రి పూజలు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాంలో అర్చకులు మనోహర్స్వామి,గిరిస్వామి,భక్తులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఇంటి స్థలాలు కేటాయించాలి



**ఆదోని,డిసెంబరు 18,ప్రభాతవార్త :** పట్టణంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జెఎపి,జాప్) జిల్లా అధ్యక్షులు నరేష్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్,జిల్లా సహాయ కార్యదర్శి మందుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదోని జాప్ జర్నలిస్టు నాయకులు జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయం,సమస్యలను వివరించారు. అలాగే ఆదోని కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని,ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సబ్ కలెక్టర్ అభిషేక్కుమార్ను జాప్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా జాప్ జిల్లా అధ్యక్షులు నరేష్ యాదవ్(ఆదోని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు) మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్ నిబంధన లేకుండ ఇంటి స్థలాలను ఇవ్వాలని అందుకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్తో సంబంధం లేకుండా ఇంటిస్థలాలు కేటాయించాలని వారు కోరారు. అలాగే గతంలో ఆదోనిలో ప్రెస్క్లబ్ ఉండటం జరిగిందని అందులో ఆదోని ప్రెస్క్లబ్ అధ్యక్షులుగా నేను పనిచేసిన రోజుల్లో గ్రామాల నుంచి వచ్చే జర్నలిస్టులకు కూర్చోవడానికి వీలుగా, ప్రెస్క్లబ్ ఆద్వర్యంలో జర్నలిస్టులకు కావాల్సిన ఇన్సూరెన్స్,సహాయ నిధి వంటి జర్నలిస్ట్ అభివృద్ధి పనులు చేసుకోవడానికి వీలు కలుగుతుందని తెలిపారు. అందుకు స్పందించిన సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో తప్పకుండ ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ప్రెస్క్లబ్ మరియు ఇంటి స్థలాలకు అనువైన ప్రదేశం చూసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాప్ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్,జన్నలిస్టు నాయకులు చంద్రశేఖర్,రంగన్న,గౌస్,రామ్ గోపాల్రెడ్డి,ఉదయ్కుమార్, ఈరన్న,శ్రీకాంత్రాజు,శాంతమూర్తి,రమేష్,రాజశేఖర్,అల్లప్ప పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా అరికట్టే వరకు పోరాటం-రేఖగౌడ్



**గోనెగండ్ల డిశంబరు 18 ప్రభాతవార్త :** అధికారులు హంద్రీ నది నుంచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టే వరకు పోరాటం చేస్తామని జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి రేఖగౌడ్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామ హంద్రీ పరిహా వాక ప్రాంతంలో జనసేన నాయకులతో కలిసి రేఖగౌడ్ పర్యటించారు.అడ్డగోలుగా ఇసుకను తవ్వి ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతంలో నిరసన చేపట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాధాలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హంద్రీ నదిలో అక్రమ ఇసుక రవాణా అధికార పార్టీ కనుసన్నలో జరుగుతుందని అధికారులు నియ ంత్రించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు.హంద్రీ పరిసర గ్రామాలైన గంజహళ్ళి,హెచ్ కైరవాడి,అగ్రహారం,గ్రామాల్లో రాత్రి పూట ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న చర్యలు మాత్రం అధికారులు తీసుకోవడం లేదన్నారు.ఇక్కడి నుంచి ఇసుకను తరలించేందుకు ప్రభుత్వ అనుమతి లేనప్పటికి అధికార పార్టీ నాయకులు అక్రమ రవాణా చేస్తున్నారని అన్నారు.ఇప్పటికైన అధికారులు తగు చర్యలు తీసుకోక పోతే ఉద్యమం లేవదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానుగ భాషా,కర్ణం రవి, ఎల్లప్ప,ఖాసింసాహెబ్,మాలిక్, దూద్పీర,నరసింహులు,భాస్కర్,మునిస్వామి,సుభాన్,వినోద్,మాబాషా,మల్లి,వెంకటేష్,అదమ్,ఇబ్రహిం,పాల్గొన్నారు

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి




**ఆత్మకూరు డిసెంబర్18,ప్రభా తవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విద్యుత్శాఖ ఆధ్వర్యంలో పేద ప్రజల నుంచి 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దోపిడి పాలనగా కొనసాగిస్తుందని బిజెపి పార్టీ శ్రీశైలం నియోజకవర్గం మైనార్టీ కార్యవర్గ సభ్యులు మోమిన్ షబాన, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కొండెపోగు చిన్నసుంకన్న, అరవిందారెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్శాఖ కార్యాలయం ముందు మహధర్నా కార్యక్రమంను చేపట్టారు. అనంతరం విద్యుత్శాఖ ఏడి రమేష్బాబుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మీతి మీరిన విద్యుత్ చార్జీలతో ప్రజలను ఇబ్బందులు పెడుతూ గత ప్రభుత్వాలలో రూ.250 బిల్లు వచ్చేదన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపే విదంగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలియజేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గ ్ంచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు సాంబశివ, మండల అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, శేషన్న, ప్రముఖ న్యాయవాది సుదర్శనం, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా పబ్లిసిటీ జాయింట్ సెక్రటరీగా జగన్



**కొలిమిగుండ్ల,డిసెంబర్18,ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ యువనేత బి.వి.జగన్ వైసీపీ జిల్లా పబ్లిసిటీ జాయింట్ సె క్రటరీగా నియమితులయ్యారు.ఈ మేరకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయం నుండి ప్రకటన వెలువడినట్లు బోయ జగన్ తెలిపారు.తనకు పదవి లభించడానికి ప్రధాన కారణమైన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వైఎస్సార్సీపీ తన పై ఎంతో నమ్మకంతో పదవి కట్టబెట్టినందుకు పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.జిల్లాలో వైసీపీ పబ్లిసిటీ కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ యువనేత కాటసాని ఓబుళరెడ్డిల ఆదేశానుసారం పార్టీ అభివృది నిరంతరం కృషిచేస్తానని జగన్ వెల్లడించారు.

# వైసిపిలో పదవుల పండుగ మొదలైంది




**మద్దికెర,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో వైసిపి మాజీ ఎంపిటిసిగా ఉన్న గంధం విష్ణువర్ధన్ను జిల్లా యూత్ వింగ్ కమిటి జాయింట్ సెక్రటరీగా, తిమ్మినేని కృష్ణయ్య యాదవ్ను మండల ఉపాధ్యక్షులుగా వైసిపి అధిష్టానం ఎంపికి చేసినట్లు వారు తెలిపారు. పార్టీ మాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన పార్టీ పెద్దలకు,ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి,మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసిపి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని పార్టీ ఏనాడు మర్చిపోదని వారన్నారు.

# దాతల సహకారంతో బోర్ వేయించిన సర్పంచ్ భాగ్యరత్న



**కోడుమూరు,డిసెంబర్ 18, ప్రభాతవార్త :** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీలోని పెద్ద బోయవీధిలో సోమవారం సర్పంచ్ భాగ్యరత్న బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దబోయ వీధిలో అధికంగా రైతులు,ప్రజలు ఉంటున్నారని వీరందరికీ ప్రతి రోజు నీటి సమస్యలు తీవ్ర మవుతున్నాయని అన్నారు. ఈ సమస్యపై ఇది వరకే కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకువచ్చారని, అయితే పంచాయితీ కార్యాలయంలో నిధులు లేవన్నారు. ఈ మేరకు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాను పట్టణంలోని గ్రామపెద్దల దృష్టికి తీసుకుపోవడంతో తన విజ్ఞప్తి మేరకు కోడుమూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కె.హేమాద్రిరెడ్డి,మాజీ సర్పంచ్ కె.యి రాంబాబు,కె.మధుసూదన్రెడ్డిలు స్పందించి వెంటనే బోరు వేసేందుకు అవసరమయ్యే నగదును అందజేశారన్నారు. ఈ సహకారం అందించిన దాతలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అడిగిన వెంటనే ప్రజల ఇబ్బందులను పరిష్కరించిన పాలక వర్గానికి కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు హేమాద్రిరెడ్డి,కె.యి రాంబాబు,కె.మధుసూదన్రెడ్డి, ఎమార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కత్తి ఓబులేష్కి మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదు



**ఆదోనిలీగల్, డిసెంబర్18, ప్రభాతవార్త;** పీడీఎస్ఓ రాయలసీమ కన్వీనర్ పేరుతో వ్యవహరిస్తోన్న కత్తి ఓబులేష్కి, మా సంస ్థకు ఎలాంటి సంబంధం లేదని పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు కె.తిరుమలేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆదోనిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పీడీఎస్ఓ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో విద్యారంగ సమస్యలపై గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. ఇందులో భాంగా విద్య, ఉపాధి రంగాల సమస్యలపై పీడీఎస్ఓ, ఎన్వైఎస్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో గుంటూరులో రాష్ట్ర సదస్సును డిసెంబర్ 22వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఇంతలో విద్యార్థులను, ప్రజలను గందరగోళపరిచే విధంగా పీడీఎస్ఓ సంస్థ పేరుతో ఒక కరపత్రం మా రాష్ట్ర కమిటీ దృష్టిలోకి వచ్చిందన్నారు. డిసెంబర్ 16, 17 తేదీల్లో పీడీఎస్ఓ ఆధ్వర్యంలో విజయవాడలో సదస్సు జరుపుతున్నట్లు ఆ కరపత్రంలో ఉందన్నారు. సదస్సు నిర్వాహకుడిగా, రాయలసీమ జిల్లాల కన్వీనర్గా కత్తి ఓబులేష్ పేరు ఉందని, కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఓబులేష్ రాయలసీమ జిల్లాల్లో పీడీఎస్ఓ సంస్థ పేరుని ఉపయోగించుకొని విద్యాసంస్థల యాజమాన్యాలు, వ్యాపారస్థుల దగ్గర నుంచి డబ్బు వసూలు చేస్తూ ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందన్నారు. కత్తి ఓబులేష్ పీడీఎస్ఓ సంస్థ పేరుతో చేపట్టే కార్యక్రమాలకు, మా సంస్థకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఈ విషయాన్ని గమనించాలన్నారు.

# అరోగ్యశ్రీ పేదల పాలిట వరము



**కోవెలకుంట్ల,డిశంబరు 18,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కోట్లు వ్యయం చేస్తు పేదలకు ఖరీదైన వైద్యము అందించడము వారి పాలిట అరోగ్యశ్రీ ఒక వరముగా మారిందని యంపిడిఓ సయ్యదున్నీసా అన్నారు. సోమవారము రాష్ట్ర ముఖ్యమంత్రి అరోగ్యశ్రీ పథమునకు మరింత పదను పెంచుతూ దానిని విలువను రూ 25లక్షలకు పెంచుతూ వర్చవల్ ద్వారా పెంచిన పథకాన్నిలాంచింగ్ చేశారు. దానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్లో అర్డిఓ కార్యా లయాలతో పాటు అన్ని పిహెచ్సి సెంటర్లతో లైవ్ను తిలకించే ఏర్పాటు చేయ డముతో రేవనూరు పిహెచ్సిలో డాక్టర్లతో కలిసి యంపిడిఓ సయ్యదున్నీసా తిలకించారు ఈసందర్భముగా అమె మాట్లాడుతూ అరోగ్యశ్రీ పేదల పాలిట ఒక వరంగా మారిందని చెప్పారు.

# మాపొలం మాకు ఇప్పించి న్యాయం చేయండి సారూ



**మంత్రాలయం,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** మాపొలం అక్రమంగా ఆక్రమించుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి మాపొలం మాకు ఇప్పించి మాకు న్యాయం చేయాలని మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన మహిళా రైతు గొల్ల మహదేవమ్మ సోమవారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహిళా రైతు మాట్లాడుతూ మాకు గ్రామంలో స.న 154లో 6.47 ఎకరముల భూమి ఉందన్నారు.ఈ భూమి మాకు పసుపు కుంకుమ కింద కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందన్నారు.కానీ మాకు,మా కుటుంబ సభ్యులకు తెలియకుండా గ్రామంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మా అత్తకు మాయమాటలు చెప్పి సంతకం చేయించుకొని దౌర్జన్యంగా 3.24 ఎకరముల భూమిని వారిపేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా మిగిలిన 3.23 ఎకరముల భూమిని సైతం ఆక్రమించుకున్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం మాపొలంలోకి మమ్ములను రాకుండా దౌర్జన్యంచేస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యంపై,అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై వీరికి సహకరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్,ఎస్పికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.కలెక్టర్ సానుకూలంగా స్పందించి మీకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# చిరువ్యాపారుల సమస్యలకు పరిస్కారము కోరకు కృషి చేస్తాం



**నంద్యాల,డిశంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని ఉన్న చిరువ్యాపారుల సమస్యలను యంయల్ఎ దృష్టికి తీసుకుని వెల్లి పరిస్కరిస్తామని మున్సుపల్ చైర్మన్ మాబు న్నీసా చెప్పారు. సోమవారము నంద్యాలలోల్ల చిరువ్యాపారుల సంక్షేమ కార్యాలయంల నందు అద్యక్షులు సత్యనారాయణ, గౌరవాద్యక్షులు అకుమల్ల రహెం అద్యక్షతన సమావేశము నిర్వహించారు.ఇందులో మున్సుపల్ చైర్మన్ మాబున్నీసా హాజరు కావడము జరిగింది. ఈసందర్భముగా చిరువ్యాపారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ చిరువ్యాపారులు కోర్కెలు న్యాయమైనవే అన్ని తెలుపుతూ వారి కోర్కెలను ఎంఎల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి దృష్టికి తీసుకుని వెల్లి పరిస్కరిస్తామన్నారు. గౌరవ అద్యక్షులు అకుమల్ల రహం మాట్లాడుతూ చిరువ్యాపారులుఅర్థికంగా సామాజికంగా అబివృద్ది సాదించడానికి చిరువ్యాపారుల సమస్యలు ఏమనగా రోజు వారి గేట్లను తీసివేయాలి. వడ్డీ రహిత లోనులు మంజూరు చేయాలిఇండ్లు లేనివారికి ప్రభుత్వం ఇంటి స్థలము ఇచ్చి ఇల్లు కట్టించాలని కోరారు.ఈకార్యక్రమంలో వారికి గుర్తింపు కార్డులను పంపినీ చేశారు.అనంతరము నూతన కమిటి ఎంపిక నిర్వహించారు. జిల్లా అద్యక్షులుగా సత్యనారాయణ, జిల్లా ప్రదానకార్యదర్శిగా మదార్వలి, కోశాదికారిగా అన్వర్మరియు నంద్యాల పట్టణ అద్యక్షులు గా మన్సూర్ పట్టణకార్యదర్శిగా సిద్దయ్య, కోశాదికారిగా నారాయణ, ఉపాద్యాక్షులుగా సంజీవరాజు, వాసు, కలాం సాయి,కార్యదరు ్శలుగా చంద్రపాల్ ,రాముడు, షేక్షావలి,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మహిళలకు చీరలు, కుట్టుమిషన్ల పంపిణీ - మురళీధర్రెడ్డి



**పత్తికొండ,డిసెంబర్18,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తనకు అవకాశం ఇస్తే పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పోచమిరెడ్డి మురళీధర్రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డులో పోచమిరెడ్డి సేవాదళ్ సభ్యుల ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుని ఇంటింటికి చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోచమిరెడ్డి మురళీధర్రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో తాగడానికి రోజు 40లీటర్ల మినరల్ వాటర్ పంపిణీ చేస్తూ,మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేయడంతోపాటు వారికి ట్రైనింగ్ ఇస్తూ ప్రతి నెల 9వ తేది గర్భవ తులు,బాలింతలకు గవర్నమెంట్ ఆసుపత్రిలో భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే పట్టణంలోని సేవాదళ్లో సభ్యత్వం ఉన్న వారు ఎవరైనా మృతి చెందితే దహనసంస్కారాలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందిస్తున ్నట్లు అలాగే పట్టణంలో ఎవరైనా మరణిస్తే వైకుంఠ రథం ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.పోచమిరెడ్డి మురళీధర్రెడ్డి సీఎం జగనన్న అడుగుజాడల్లో నడుస్తూ మినరల్ వాటర్ను పంపిణీచేస్తూ,నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఎస్ఐ శిక్షణ ఇప్పిస్తున్నారు.ప్రతి రోజు సేవాదళ్లో సభ ్యత్వం ఉన్న వారి ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నారు.జగనన్న పుట్టిన రోజు సందర్భంగా పత్తికొండ పట్టణంలోని గోపాలప్లాజా నుండి మార్కెట్ వరకు మహిళలకు ఉచితంగా రెండు బసు ్సలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.పట్టణంలో ఏ మహిళ అయిన ఉచితంగా ప్రయాణించవచ్చునని ఆయన సేవాదళ్ కార్డు చూపిస్తే బస్సులో ప్రయాణించవచ్చునన్నారు.ఆయన చేసే సేవలను ప్రజలందరూ మరువలేమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అవకాశం ఇస్తే పత్తికొండ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారని ఆయన అభిమానులు,కార్యకర్తలు,సేవాదళ్ సభ్యులు మద్దతు తెలుపుతామన్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు




**చాగలమర్రి,డిసెంబర్18,ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని బర్డ్స్ జిల్లా కోఆర్డి నేటర్ భాస్కర్ తెలిపారు.సోమవారం మండలంలోని ముత్యా లపాడు,తోడేళ్లపల్లె,చక్రవర్తులపల్లె, డీవనిపెంట,కొత్తపల్లె గ్రామాల్లో రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,పురుగు మందులు అధికంగా వాడడం వల్ల గాలి,నీరు,ఆహారం కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు.అలాగే రైతులకు కూడా ఉత్పత్తి ఖర్చులు పెరిగి దిగుబడులు కూడా తగ్గి ఆర్థికంగా తీవ్ర నష్టాలపాలవుతున్నరన్నారు.సేంద్రియ వ్యవసాయంతో రైతులు పంటలు పండిస్తే తక్కువ ఖర్చుతోపాటు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు దివాకర్,వెంకటేశ్వర్లు,కె.భాస్కర్,రాహుల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసం



**కొత్తపల్లి,డిసెంబర్18 ,ప్రభాతవార్త:** క్రీడలతో ఆరోగ్యం,మానసిక ఆనందం లభిస్తాయని ఎం.లింగాపురం గ్రామ సర్పంచి మారెన్న అన్నారు.సోమవారం మండలంలోని ఎం.లింగాపురం గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.గ్రామాల్లో యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. గ్రామపెద్దలు,గ్రామ యువకు లు,అయా గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

## హంద్రీలో కొట్టుకుపోయిన రెండు వృషబాలు,ఆవు



**మద్దికెర,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో కొత్తపల్లికి వెళ్లే రహదారిలో హంద్రీనీవాలో పడి రెండు వృషబాలు,ఆవు మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రైతు వెంకటేష్ తన పొలంలో వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా ఒక్కసారిగా ఆ జంతువులు కాలువలోకి దూసుకెళ్లడంతో వెంకటేష్ ఆయన భార్య ప్రాణాపాయం నుండి తప్పించుకుని బయటపడటం జరిగింది. అప్పటికే మృతిచెందిన జంతువులను స్థానికుల సహాయంతో కాలువలో నుండి బయటకు తీయడం జరిగింది. వీటి విలువ సుమారు రూ.3లక్షల మేర ఉంటుందన్నారు. సంఘటన స్థలానికి జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి,పంచాయతీ సలహాదారుడు ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి డిఎస్ శీను తదితరులు వెళ్లి పరిశీలించి రైతు కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

## టిడిపి అధిష్టానం చూపు కాకరవాడ చిన్న వెంకటస్వామి వైపు

**-త్వరలో ప్రకటించే అవకాశాలు**



**నందికొట్కూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం చూపు నియోజకవర్గం అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి వైపు ఉన్నట్లుగా త్వరలోనే ఆయన పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఇటీవలే పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నందికొట్కూరు నియోజకవర్గంపై ఒక స్పష్టతకు వచ్చినట్లుగా చర్చించుకుంటున్నారు. కాకరవాడ చిన్న వెంకటస్వామి మంచి విద్యావేత్త, విద్యారంగంపై మంచి పట్టు, సమైఖ్యాంధ్రా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ప్రజలలో ఓ గుర్తింపు కలిగిన నాయకునిగా పేరుంది. అంతేకాక బీసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సమస్యలపై మంచి అవగాహన కలిగిన నాయకునిగా గుర్తింపుతో పాటు స్తానిక నాయకుల సలహాలు సూచనలతో కాకరవాడ చిన్న వెంకటస్వామి నియోజకవర్గం అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. పార్టీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తు యువతను పార్టీలోకి అహ్వానిస్తూ అందరికి నేను న్నాను అంటూ యువతకు భరోసా ఇస్తూ పార్టీ బలోపితానికి కృషి చేస్తున్నారు. పార్టీ ఏపని చెప్పిన దానిని తూచ తప్పకుండా పాటిస్తూ నేరుగా అధిష్టానంతో సత్‌సంభందాలు కలిగి ఉన్నాడనే పేరు ఉంది. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని వర్గాల వారితో, టిడిపి నాయకులతో సంభంధాలు ఏర్పాటు చేసుకుంటు చాపకింద నీరులా దూసుకుపోతు పార్టీ అధిష్టానం ఆదేశాలే నాకు శిరోధార్యం అంటూ పార్టీ పట్ల కాకరవాడ తన విధేయతను చాటుకుంటున్నాడు. ఇప్పటికే టిడిపి అధిష్టానం కాకరవాడ గురించి పూర్తి సమాచారం సేకరించి ఆయన అభ్యర్తిత్వంపై మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. అన్ని అనుకూలిస్తే కాకరవాడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆశీస్సులతో మెండుగా ఉన్న గిత్త జయసూర్య, బండి జయరాజ్ కూడా టిడిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటునా న్రు. మరి పార్టీ అధిష్టానం నిర్ణయం ఏ మేరకు ఉంటుందో వేచి చూడాలి.

# వైసీపీలో జోష్ నింపిన కార్యవర్గ నియామకాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ..., కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఇళ్ల దగ్గర సందడి**



కోడుమూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త : గత రెండేళ్ల నుంచి జరగాల్సిన వైసీపీ కార్యవర్గ నియామకాలను ఎట్టకేలకు ఆ పార్టీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారీ కార్యవర్గ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడంతో వైసీపీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఆలస్యం అయినా పార్టీలోని సినియర్ గ్రామ స్థాయిలో వైకాపా పార్టీ కోసం పనిచేసిన నాయకులకు పార్టీలో జిల్లా ,మండల స్థాయిలో ఉన్న కార్యవర్గ నియామకాలను భరీ_ చేశారు. ఈ మేరకు వైకాపా పార్టీలో పదవులు దక్కించుకున్న వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం పార్టీ పదవులు దక్కించుకున్న నాయకులకు ఇక్కడ కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధకార్ వర్గానికి చెందిన కోడుమూరు మండలం నుంచి ఎకాంబరం,బలరాం, అలాగే గూడూరు,సి.బెళగల్,కర్నూలు మండలాల్లో ఉన్న తన వర్గానికి పదవులను కట్టబట్టారు. అదే విధంగా కూడా చైర్మన్,కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి వర్గాలకు చెందిన వైకాపా క్యాడర్‌కు కూడా పదవులు దక్కాయి. వీరిలో కోడుమూరు మండలం నుంచి గుంతకంటి మల్లారెడ్డి,మాజీ ఎంపిటీసీ సభ్యుడు సాజిత్ ఆలీలతో పాటు గూడూరు,సి.బెళగల్,కర్నూలు మండలాల్లో ఉన్న తన వర్గీయులకు పదవులు వచ్చేలా చూశారు. ఎది ఏమైన ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడంతో వైకాపా అధిష్టానం అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఖరారుకు ముందుగా పార్టీని బలోపేత దిశగా



కార్యవర్గ నియామకాలు చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఈ నియామకాల ఎంపిక ద్వారా వైకాపా పార్టీకి కొత్త ఊపు వచ్చినట్లైంది.

**నేతల ఇళ్ల దగ్గర సంబరాలు :** వైకాపా పార్టీలో కార్యవర్గ నియామక పదవులు దక్కించుకున్న ఆయా గ్రామాల నాయకులు సోమవారం ఉదయం నుంచి కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ , కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిల ఇళ్ల దగ్గర సందడి చేశారు. అనంతరం వారి నేతలను కలిసి పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి కృతజ్ఞతాబావాన్ని వ్యక్తం చేశారు.

# అమ్మలాగ సేవలు అందించే... అంగన్‌వాడిలపై చిన్నచూపు తగదు..

**ఆత్మకూరు డిసెంబర్18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంగన్‌వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు క్రమశిక్షణతో అమ్మలాగ సేవలు అందించే అంగన్‌వాడి కార్యకర్తలు, హెల ్పర్లపై వైసిపి ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ, శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని ఆర్‌డిఓ కార్యాలయం ముందు అంగన్‌వాడి కార్యకర్తలు డివిజన్ వారిగా చేపట్టిన 7వ రోజు సమ్మెకు తెలుగుదేశం పార్టీ తరపున మద్దతు తెలియజేశారు. ముందుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం ఆద్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా పెద్ద ఎత్తున్న తరలి వచ్చారు. అనంతరం మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా మహిళలకు తెలుగుదేశం పార్టీ తరపున సంపూర్ణమైన మద్దతు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను గాలికి వదిలివేసిందని తెలియజేశారు. అధికారంలోకి రాకముందు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నైజమని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాల బిల్లులు రాక ఎంతో మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకోని ప్రాణాలు కోలో ్పయిన చరిత్ర వైసిపి ప్రభుత్వానికి దక్కిందని వివరించారు. రాష్ట్రంలో రాబోయో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకోని వస్తే అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించే విదంగా చొరవ తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈనెల 20వతేదిన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగిసి నవశకం పేరుతో భారీ ఎత్తున్న బహిరంగ సభ



ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు పెద్దఎత్తున్న హాజరై కార్యక్రమాని విజయవంతం చేసే విదంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోవిందరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు కలిముల్లా, వెంకటాపురం యువ నాయకులు రాజెంద్రనాద్‌రెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాధ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, నాగూర్‌ఖాన్, రేడియం నూర్, దినకర్ రావు, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, అరుణ్‌కుమార్, అంగన్‌వాడి అసోసియేషన్ నాయకురాలు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అభివృద్ధి చేయడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

**– పుల్లగుమ్మి,గోవర్ధనగిరి గ్రామాల్లో రూ.64.74లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి**



**వెల్దుర్తి,డిసెంబర్18,ప్రభాతవార్త :** గ్రామాలను అభివృద్ధి చేయడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు.మండలంలోని పుల్లగుమ్మిలో రూ.23.94లక్షలతో నిర్మించిన వైఎస్సా ర్ రైతుభరోసా కేంద్రాన్ని,గోవర్ధనగిరి గ్రామంలో 20.80లక్షలతో నిర్మించిన డాక్టర్.వైఎస్సా ర్ విలేజ్ హెల్త్‌క్లీనిక్ ,గడపగడపకు మన ప్రభుత్వం కింద రూ.20లక్షల రుపాయల నిధులతో వేసిన సిసి రోడ్లను సోమవారం ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికై ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ వైకాపా నాయకులు,ప్రజాప్రతినిధులు పూలు,మేళతాళాలు,బాణసంచా కాలుస్తూ అపూర్వ సా ్వగతం పలికారు.ఆమె గ్రామంలోని వృద్దులను,అవ్వతాతలను,చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేయనటువంటి అభివృద్ధిని జగనన్న వైకాపా ప్రభుత్వంలో చేసి చూపించామన్నారు.ఇటువంటి అభివృద్ధి పనులకు సహాకరిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.నన్ను మీ పత్తికొండ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,పిఆర్ డిఇ శేషయ్య,పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి, జడీ ్పటిసి దాదిపోగు సుంకన్న,పుల్లగుమ్మి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ,ఎంపిటిసి కాశిరెడ్డి నాగార్జునరెడ్డి,గోవర్ధనగిరి సర్పంచ్ యల్లరాముడు,వైకాపా నాయకులు జయరాముడు, కేశవ్,వైద్యులు,మండల,సచివాలయం అధికారులు ఆర్‌బికె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షణ కోసమే యేసు జననం -సెమి క్రిస్మస్‌లో గంగుల




**ఆళ్లగడ్డ, డిసెంబరు 18, ప్రభాతవార్త:** లోక రక్షణ కోసం లోకంలోని మానవాళిని పాపం నుండి విడిపించి పరలోకమార్గం చూపించేందుకు ఏసుక్రీస్తు దేవుని కుమారునిగా మానవుడై ఈలోకంలో జన్మించడమే క్రిస్మస్ అని జలవనరుల ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభార్‌రెడ్డి అన్నారు. ఆదివారం యేసు నా రక్షకుడు మినిస్ట్రీస్ పాస్టర్, క్రిస్టియన్ మైనార్టీసెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎద్దుల జోసెఫ్ అధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలోని అవరణలో సెమి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగుల ప్రభాకర్‌రెడ్డి హాజరయి క్రిస్మస్‌కేట్ కట్‌చేసి క్రిస్మస్‌శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడవడమే నిజమైన క్రిస్మస్ అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాస్టర్లకు గౌరవవేతం ఇచ్చి అన్నివిధాల ఆదుకున్నారని తెలిపారు. అనంతరం పాస్ ్టర్ జోసెఫ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డలో క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్‌కోసం ఎమ్మెల్యేను అడగడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పదించి ముఖ ్యమంత్రితో మాట్లాడి క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్ అవసరమని ప్రభుత్వం ద్వారా స్థలం కొనడానికి నిధుల కోసం చోరవచూపారన్నారు. క్రైస్తవులకు రావాల్సిన హక్కుల కోసం పోరాటం చేసా_మన్నారు. అనంతరం క్రిస్మస్ పాటలతో దైవసేవకుల సందేశాలతో సెమిక్రిస్ ్మస్ వేడుకలు ఘనంగా నిర ్వహించారు. ఈకార్యక్రమంలో అయా సంఘాల దైవసేవకులు, క్రైస్తవ విశ్వాసులు, మహిళలు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భారీ ఎత్తున పాలొ్గన్నారు.

## జగన్‌ను మరోమారు ఆదరించండి



**పెద్దకడబూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమం కోసం కృషిచేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ప్రజలను కోరారు.సోమవారం మండల పరిధిలోని హెచ్.మురవణి గ్రామంలో గడప-గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో భాగంగా యువనేత ప్రదీప్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.గ్రామానికి వచ్చిన ఎంఎల్‌ఏకు స్థానిక వైసిపి నేతలు ఘనస్వాగతం పలికారు.కాలనీలలో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున తాగునీటి సమస్యను పరిష్కరించాలనిఎంఎల్‌ఏ దృష్టికి తీసుకువచ్చారు.నీటి సమస్యపై నీర్లక్ష్యం చేయకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఎంఎల్‌ఏ కోరారు.మరోసారి తాగునీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టికి రాకూడదని శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని మండల వైసిపి నాయకులు,అధికారులను కోరారు.సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ప్రజలను అడగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,దేవదానం,పరమేష్ వివిధ గ్రామాల వైసిపి నాయకులు,వివిధ శాఖల అధికారులు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు కీలకపాత్ర పోషించాలి-జిల్లా కలెక్టరు



**నంద్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే ఎన్నికలప్రక్రి యను సజావుగా నిర్వహించెందుకు నోడల్ అధికారులు కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ నోడల్ అధికారులను అదేశించారు. సోమవారం విజయవాడఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ఎలక్ట్రోరల్ రోల్స్ ప్రతే ్యక ఓటరు సవరణ కార్యక్రమం 2024పై ఎన్నికల కమిషన్ అఫ్ ఇండియా అధికారుల సందర్శన ఈనెల 22, 23 తేదిల్లో విజయవాడలో జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెంట్‌లతో సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంతో వివిధ అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా విడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరు విడియో కాన్ఫరెన్స్‌హాల్ నుండి జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి, జేసి టి రాహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్వో పుల్లయ ్య, 18 కమిటీల నోడల్ అధికారులు, ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించెందుకు ఇప్పటి నుండే పకడ్బంది ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులను అదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మాన్యువల్స్‌ను సంబంధిత నోడల్ అధికారులు క్షుణ్ణంగా చదివి అకలింపు చేసుకొని ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కౌంటింగ్‌కు అవసరమైన సిబ్బందిని ర్యాన్డమైజేషన్ పద్ధతిలో నియమించేందుకు ఏరా ్పట్లు చేసుకోవాలని మ్యాన్‌పవర్ కమిటీ నోడల్ అధికారి అయిన జిల్లా ఖజానాధికారిని అదేశించారు. పోలింగ్ సిబ్బంది శిక్షణపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ట్రైనింగ్ మేనేజ్‌మెంటు నోడల్ అధికారి డిఆర్‌డిఏ పిడిని కలెక్టరు అదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రతే ్యక దృష్టిసారించాలని మోడల్ కోడ్ అఫ్ కండక్టు నోడల్ అధికారిని అదేశించారు. మెటీరియల్ మేనేజ్‌మెంట్, ట్రాన్స్‌పోర్టు మేనేజ్‌మెంట్, లా అండ్ అర్డర్ ఎక్స్పడించర్ మానిటరింగ్, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ మీడియా మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, ఎలక్ట్రోల్ రోల్స్‌కంప్లైంట్ రెడ్రస్సల్ కమిటీలు నిర్వహించాల్సిన బాధ్యతలపై నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం సూచించిన హ్యాండ్ బుక్‌లను క్షుణ్ణంగా చదివి ఆ మేరకు ఎన్నికలప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టరు సూచించారు.

## సిఅర్‌పియప్ యస్‌ఐ కుటుంబానికి అండగా ఉంటాం - ఎంఎల్‌ఏ



**కోవెలకుంట్ల,డిశంబరు 18,ప్రభా తవార్త :** చత్తీస్ గండ్ రాష్ట్రంలో జరిగిన నక్సల్స్ కాల్పుల్లో మృతి చెందిన సిఅర్‌పియఫ్ కు టుంబానికి అండగా ఉండి వారి కుటుంబలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగము ఇప్పి స్తామని యంయల్‌ఎ కాట సాని రామిరెడ్డి అన్నారు. అదివారము చత్తీస్‌గండ్‌లో జరిగినిన నక్సల్స్ కాల్పుల్లో కోవెలకుంట్ల మండలం లోని వెలగటూరు గ్రామానికి చెందిన యస్‌ఐ సుదాకరరెడ్డి మృతి చెందారు. ఈయన పార్థివ దేహమును సోమవారము స్వగ్రామానికి చేర్చారు.సుదాకరరెడ్డి మృతితో వెలగటూరు మొత ంత కన్నీటి పర్వమయ్యారు. అయన బార్య పిల్లల రోదనలుదిక్కులు పక్కటిలాయి. అనంతరము పార్థివ దేహనికి యంయల్‌ఎ కాటసాని రామిరెడ్డి ,డోన్ అర్డిఓ వెంకటరెడ్డి అళ్లగడ్డ డియస్‌పి వెంకటరమణ, నివాళ్లు అర్పించారు. ఈయన పార్థివ దేహమును అదికార లాంచనాలో శ్వాశానముకు తరలించారు.అక్కడ పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి చితికి నిప్పు పెట్టారు. ఈసందర్బముగా కాటసాని మాట్లాడుతూ వెలగటూరు నివాసి సుదాకరరెడ్డి మృతి చాలా బాదకరమని చెప్పారు. ఈయన కుటుంబానికి అండగా ఉంటామని అలాగే కుటుంబులో ఒక ప్రభుత్వం ఉద్యోగము వచ్చే విదముగా ముఖ్యమంత్రిలో మాట్లాడుతామని చెప్పారు. అలాగే ప్రభుత్వ ం నుండి రావల్సి న బెన్‌ఫిట్లు వచ్చే విదముగా చూస్తామని చెప్పారు.



## ప్రాధమిక పాఠశాలలకు అంగన్వాడి సెంటర్స్ అటాచ్‌ను వ్యతిరేకిస్తున్నాం

**కర్నూలు విద్య, డిసెంబరు 18, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రాధమిక పాఠశాలలకు అంగన్వాడి సెంటర్స్‌ని అటాచ్ చేయడం సరికాదని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని జిల్లా ప్యాపో ్ట చైర్మన్ ఎస్ గోకారి, సె క్రటరీ జనరల్ జి తిమ్మప్పలు కలిసి జిల్లా జాయింట్ కలెక్టరు మౌర్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 12 నుండి అంగన్వాడి ఉపాధ్యాయులు, అయాలు సమ్మెలోకి వెళ్లారని మూడు సంవత ్సరాలుగా ప్రభుత్వానికి వారి సమస్యలు ప్రాతినిధ్యం చేస్తున్నారని కానీ ప్రభుత్వం వారి సమస్యలను తాత్సర్యం చేయడం ఫలితంగా ఈరోజు అనివార్యంగా సమ్మెకు దిగాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. చదువుతున్న పిల్లల్ని ప్రాధమిక పాఠశాలకు అటాచ్‌చేసి మా పిల్లలతో పాటు మీడ్ డే మిల్స్ పెట్టాలని చెప్పడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రాధమిక పాఠశాలల్లో అంగన్‌వాడి సెంటర్స్‌ని అటాచ్‌చేసే ఓరల్ ఉత్తర్వులు వెంటనే ఉపసంహారించుకోవాలని, అంగన్‌వాడీ సమస్యల కొరకు తమరు కూడ చొరవచూపాలని కోరారు. వారి పోరాటానికి ప్యాప్టో సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో చాప్టర్ ప్యాప్టో సభ్య సంఘాల నాయకులు రవికుమార్, నవీన్ పటేల్, మరియానందం, సేవా నాయక్, టీకే జనార్ధన్ నారాయణ, శ్రీదర్, రాజ సాగర్, కృష్ణుడు, సుధాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు వైభవంగా పల్లకిసేవ



**బనగానపల్లెరూరల్,డిసెంబర్18,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకిసేవను నిర్వహి ంచారు.ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కూర్చుండజేసి నంది మండపంలో వేంచేపుచేసి పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకిసేవ మహోత్సవాన్ని నిర్వహించారు.పల్లకిసేవ అనంతరం శ్రీస్వామివారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు భక్తులకు అందజే శారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్‌శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ,ఆలయ సిబ్బంది రమేష్‌బాబు,ప్రసాద్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కుడుముల మహోత్సవం

**– అశ్వ,గరుడ,హనుమద్వాహనాలపై భూదేవి,శ్రీదేవి సమేతంగా స్వామి ఊరేగింపు**

**ఆలూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవంలో భాగంగా రెండోరోజుసోమవారం కుడుముల ఉత్సవం,హనుమ ద్వాహనం,అశ్వ,గరుడ వాహనాలపై స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. అంతకుముందు స్వామి రథములు దేవాలయం నుండి కిందికి వెళ్లగా అప్పుడు గ్రామంలోని యువకులు ఈత బర్రెలతో కొట్టుకుంటూ జొన్న,సద్ద పిండిలతో తయారు చేసిన కుడుములను ఒకరిపై ఒకరు విసురుకున్నారు. అనంతరం మళ్లీ అందరూ ఏకమై రథోత్సవాలను ఊరేగింపు నిర్వహించారు. రథములు గ్రామంలోని నాగలింగేశ్వర దేవాల యం నుండి బ్యాంకు కాలనీ చుట్టూ తిరిగి నందికోళ్లతో దేవాలయానికి చేరుతారు. గ్రామంలో రథోత్సవం సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ సిఐ వెంకటేశ్వర్లు,ఎస్‌ఐ ఓబులేషు,పోలీ సులు బందోబస్తు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

